ప్రజాశక్తి
మంగళవారం 30 ఏప్రిల్ 2024 పేజీలు 8



విజయనగరం



పార్వతీపురం మన్యం

విజయనగరం ఎంపి అభ్యర్థులు



బెల్లాన చంద్రశేఖర్
వైసిపి



కలిశెట్టి అప్పలనాయుడు
టిడిపి



బొబ్బిలి శ్రీను
కాంగ్రెస్

అరకు ఎమ్‌పి అభ్యర్థులు



జి.తనూజారాణి
వైసిపి



పి.అప్పలనర్స
సిపిఎం



కె.గీత
బిజెపి

ఇక సమరమే

- ఎన్నికల బరిలో 134 మంది
- విజయనగరం లోక్‌సభ బరిలో 15 మంది..
  7 అసెంబ్లీ స్థానాలకు 77 మంది
- అరకు పార్లమెంట్‌కు 13 మంది పోటీ ..
  4 అసెంబ్లీ స్థానాలకు 29 మంది
- విజయనగరంలో రెబల్ అభ్యర్థిగా మీసాల గీత
- పాలకొండ మినహా అన్నిచోట్లా స్వతంత్రుల పోటీ

ప్రజాశక్తి-విజయనగరం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఖరారయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం సాయంత్రంతో ముగియడంతో ఎన్నికల అధికారులు బరిలో ఉన్న అభ్యర్థులను ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కూడా కేటాయించారు. విజయనగరం పార్లమెంటు స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని అరకు పార్లమెంట్ స్థానంలో 13 మంది పోటీలో నిలిచారు. విజయనగరంలో వైసిపి నుంచి బెల్లాన చంద్రశేఖర్, టిడిపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు, కాంగ్రెస్ అభ్యర్థిగా బొబ్బిలి శ్రీను పోటీ ప్రధాన పోటీ దారులుగా ఉన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో సిపిఎం నుంచి పాచిపెంట అప్పలనర్స, వైసిపి నుంచి గుమ్మ తనూజారాణి, బిజెపి నుంచి కొత్తపల్లి గీత మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. విజయనగరం పార్లమెంట్ స్థానానికి ప్రధానమైన టిడిపి,వైసిపి, కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు 9 పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఆరుగురు (మిగతా..3లో)

15,62,921 మంది ఓటర్లు

ప్రజాశక్తి- విజయనగరంకోట

విజయనగరం జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలో 15,62,921 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సోమవారం తాజా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ నెల 15 వరకూ ఓటర్ల నమోదుకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో ఓటర్ల సంఖ్య గతం కంటే పెరిగింది. మొత్తం ఓటర్లలో 7,70,805 మంది పురుషులు, 7,92,038 మంది మహిళా ఓటర్లు, 78 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. రాజాం నియోజకవర్గంలో మొత్తంగా 2,27,503 మంది, బొబ్బిలిలో 2,31,232, చీపురుపల్లిలో 2,05,484, గజపతినగరంలో 2,05,471, నెల్లిమర్లలో 2,13,551, విజయ నగరంలో 2,57,205, శృంగవరపు కోటలో 2,22,475 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధిక ఓటర్లు విజయనగరం నియోజక వర్గంలో, అత్యల్పంగా గజపతినగరంలో ఉన్నారు. జిల్లాలో 80 ఏళ్ల పైబడిన ఓటర్లు 19,926 మంది ఉన్నారు.





ప్రచారంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుబ్బరావమ్మ

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

గిరిజన ప్రాంతంలో సిపిఎం నాయకుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - కురుపాం

ఇండియా వేదిక బలపర్చిన సిపిఎం కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణను, అరకు పార్లమెంటు ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనరసను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ కోరారు. మండలంలోని నీలకంఠాపురం సంతలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావమ్మ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల కోసం ప్రత్యేక జిసిసి ఉన్నప్పటికీ వారు పండించిన పంటలకు కనీసం గిట్టుబాటు ధర లేకుండా ఉండడంతో ఆదివాసీల పంటలు దళారులపాలై ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. యువతకు ఉపాధి కరువై నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి, పొత్తు తొత్తు పార్టీలను ఓడించి ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తేనే మన ఆదివాసీల మనుగడ, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం పంచాయతీ పరిధిలో గల మామిడిగూడ, జుంబిరి , చింతమాను గూడ, పొలం గూడా తదితర గిరిజన గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, నాయకులు కోరాడ ఈశ్వరరావు, కోలక అవినాష్, ఉలక వాసు, మండంగి అడ్డమేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటూ సంతలో ప్రచారం నిర్వహిస్తూ...

సిపిఎం అభ్యర్థి మండంగి రమణ మండలంలోని నీలకంఠాపురంలో తన ఎన్నికల ప్రచారం వినూన్నత రీతిలో నిర్వహించారు. సంత వద్దకు వెళ్లి రోడ్డు పక్కన చిరు వ్యాపారస్తుల సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గ ప్రజలు చిరు వ్యాపారస్తులంతా బాగుండాలంటే ఇండియా కూటమితోనే సాధ్యమని అన్నారు. కావున రానున్న ఎన్నికల్లో సిపిఎంకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

గుమ్మలక్ష్మీపురం : సిపిఎం అభ్యర్థులను గెలిపించి గిరిజన (మిగతా..3లో)

ఇండియా బ్లాక్ అభ్యర్థులకు మద్దతుగా

నేడు రాజ్యాంగ పరిరక్షణ హక్కుల వేదిక నాయకుల పర్యటన

ప్రజాశక్తి- పార్వతీపురం

భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడానికి ఇండియన్ బ్లాక్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ రాజ్యాంగ పరిరక్షణ హక్కుల వేదిక బృందం మంగళవారం పర్యటిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పి.శ్రీను నాయుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం ఉదయం 11 గంటలకు మార్కెట్ యార్డ్ ఎదురుగానున్న విజయలక్ష్మి కల్యాణ మండపంలో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక సభ జరగనుందన్నారు. ఈ సభకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్లు వడ్డే శోభనాద్రీశ్వరరావు, కె.విజయరావు, రిటైర్డ్ ఐఎస్ అధికారి శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ, ఎపి రైతు సంఘం నాయకులు బాబురావు, చుండూరు రంగారావు, (మిగతా..3లో)

ఉద్యోగ జీవితం సంతృప్తినిచ్చింది

ఆర్‌అండ్‌బి ఇఇ గంటా వెంకటరమణ

ప్రజాశక్తి- విజయనగరం

తన 38 ఏళ్ళ ఉద్యోగ జీవితంలో ఎటువంటి ఇబ్బందులూ ఆటుపోట్లు, వివాదాలు లేకుండా విజయవంతంగా ముగియడం చాలా సంతృప్తికరంగా ఉందని రోడ్లు భవనాలు శాఖ కార్యనిర్వాక ఇంజనీర్ గంటా వెంకటరమణ చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలు సమకూర్చే శాఖలో పనిచేయడం అదృష్టంగా బావించి అవకాశం ఉన్నంత వరకు తన పరిధిలో ఉన్నంత వరకు ప్రజలకు ఉపయోగం కలిగే ప్రతి పనిని సకాలంలో పూర్తి చేయడానికి నిరంతరం ప్రయత్నం చేశానని చెప్పారు. ఈ నెలాఖరకు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ప్రజాశక్తితో ఆయన అనుభవాలు పంచుకున్నారు. మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే..



నాకు రోడ్లు, బ్రిడ్జిలు నిర్మాణం అంటే చాలా ఇష్టం. అందువల్ల నా సర్వీస్‌లో ఇంతవరకు మేజర్‌గా ఐదు బ్రిడ్జిలు పూర్తి చేశాం. మాది మధ్యతరగతి కుటుంబం. మానాన్న గంటా వెంకన్న నీటిపారుదల శాఖలో ఇఇగా పని చేసి రిటైర్డ్ అయ్యారు. అమ్మ ఉదయరత్నం హౌస్ వైఫ్. మాది సొంతూరు రాజమండ్రి. అయినా నేను విజయనగరం జిల్లా రామభద్రపురంలో 1962 ఏప్రిల్ 25న జన్మించాను. నాకు ఇద్దరు అన్నదమ్ములు, నలుగురు అక్క చెల్లెలు ఉన్నారు. అందరూ మంచి స్థానల్లో స్థిరపడ్డారు. ఒక బావ ఐఎఎస్ ఇంకో బావ డిప్యూటీ కలెక్టర్, మరో బావ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, ఇంకో బావ సిడబ్ల్యుడి శాఖలో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. మా అన్నయ్య ఆర్‌అండ్‌బిలో డిఇఇ గా చేసి రిటైర్ అయ్యారు. తమ్ముడు సాఫ్ట్‌వేర్‌లో స్థిరపడ్డారు. నాకు 1990లో వివాహం అయ్యింది. నా భార్య శ్రీలక్ష్మి నాకు ఇద్దరు కూమారులు. ఒకరు ఎలక్ట్రికల్ డిజైన్ ఇంజనీర్, సొంతగా కంపెనీ పెట్టుకొన్నాడు. రెండోవాడు సాఫ్ట్‌వేర్‌లో స్థిర పడ్డాడు.

మా నాన్న వృత్తి రీత్యా ఉద్యోగి కావడంతో నా చదువు ఒక దగ్గర సాగలేదు. ప్రాథమిక విద్య ఒకటో తరగతి గుంటూరు జిల్లా ఎడ్లపాడు, రెండు మూడు తరగతులు కందుకూరు, నాలుగైదు గోపాలపట్నం, ఆరు నుంచి ఎనిమిది పాలకొండ, తొమ్మిది ఇంటర్మీడియట్ వరకు నెల్లూరులో సాగగా ఇంజనీరింగ్ వరంగల్ లో చేశాను.

ఉద్యోగ జీవితం: 1986 ఏప్రిల్‌లో విజయనగరం జిల్లా ఎస్‌కోటలో ఎఇఇగా రోడ్లు భవనాలు శాఖలో ఉద్యోగం లభించి జాయిన్ అయ్యాను. 1989 వరకు అక్కడే పని చేశాను. 1989 నుంచి 92 వరకు నర్సీపట్నం డివిజన్ చింతపల్లిలో 1992 నుంచి 93వరకు వడ్డాదిలో, 1994 జనవరి నుంచి జూన్ వరకు మరల నర్సీపట్నంలో, 1994 నుంచి 1995 వరకు రణస్థలంలో, 1995 నుంచి 1998 వరకు గజపతినగరంలో, 1998 నుంచి 2001 వరకు మానపురంలో, 2001 నుంచి 2004 వరకు విజయనగరంలో, 2004 నుంచి 2007 వరకు గుర్ల మండలంలో, 2007 నుంచి 2010 వరకు శ్రీకాకుళంలో ఎఇఇగా పని చేశాను. ఇక్కడ పని చేస్తుండగానే డిఇఇగా పదోన్నతి పై 2010లో మరల గజపతినగరం వచ్చాను. ఇక్కడ 2014 వరకు పని చేసి బదిలీ పై విజయనగరం వచ్చి 2018 వరకు పని చేశాను. ఇదే ఏడాది మే నెలలో కార్యనిర్వాక ఇంజనీర్‌గా పదోన్నతిపై టెక్కలి వెళ్లాను. అక్కడ నుంచి మరలా బదిలీపై 2019లో విజయనగరం వచ్చాను. విజయనగరం జిల్లాలో పుట్టి ఇదే జిల్లాలో ఉద్యోగ జీవితం ప్రాంభించి ఇక్కడే ఉగ్యోగ విరమణ చేయడం చాలా అదృష్టంగా బావిస్తున్నాను. చాలా అరుదుగా ఇటువంటి సంఘటనలు జరుగుతుంటాయి.

సంతృప్తి నిచ్చే అంశాలు: నా ఉద్యోగ జీవితంలో నేను కట్టించిన ఐదు బ్రిడ్జిలు నాకు చిరకాలం గుర్తుండుపోతాయి. విశాఖ జిల్లాలో కశింకోట బంగారుమెట్ట బ్రిడ్జి, మానాపురం బ్రిడ్జ్, బోగాపురం మండలంలో గొడ్డుపాలెం బ్రిడ్జ్, జామి మండలం అన్నంరాజుపేట బ్రిడ్జ ఇవి కాకుండా నాబార్డ్‌లో గుర్ల మండలంలో గరికివలస, గుజ్జంగివలస, గుషిణి రోడ్డు తదితర పనులు నాకు బాగా గుర్తిండిపోతాయి. ప్రభుత్వ ఉద్యోగం రావడం ఒక అదృష్టం కాబట్టి కమిట్మెంట్‌తో ఉద్యోగం చేస్తే మంచి గుర్తుంపు వస్తుంది. అందరూ ప్రజలు అవసరాలను గుర్తించి పని చేస్తే సమాజంలో గౌరవం దక్కుతుంది. నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

వైసిపితోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - భోగాపురం

వైసిపితోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కౌలువాడ, తూడెం, రావాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖ రాజధాని అయితే మన ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే విమానాశ్రయం పనులు జరుగుతుండగా మెట్రో కూడా డిపిఆర్ తయారు చేశారని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు. అందుకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎమ్‌పిగా బి చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావాడ బాబు, సర్పంచ్ పైడి నాయుడు, గాలి రాజారెడ్డి, వాసుబాబు, కొత్తయ్యరెడ్డి, డి శ్రీనివాస్ రాజు, ఉప్పాడ శివారెడ్డి, పడాల శ్రీనివాసరావు, భాను, సుందర హరీష్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యర్రప్పల నారాయణ, కొల్లి రామ్మూర్తి, రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



భోగాపురం: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బడ్డుకొండ

'మీ సత్తెన్నను మరోసారి దీవించండి' : బొత్స

మెరకముడిదాం: వచ్చేనెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో చీపురుపల్లి నుంచి వైసిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మీ సత్తెన్న (బొత్స సత్యనారాయణ)ను, ఎమ్‌పి పోటీ చేస్తున్న బెల్లాన చంద్ర శేఖర్‌ను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బొత్స సత్యనారాయణ తనయుడు డాక్టర్ బొత్స సందీప్ ఓటర్లను కోరారు. మండలంలోని బుధరాయవలస, బైరిపురం, చిన బంటుపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులు వద్దకు వెళ్లి సోమవారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మీరు మీ కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలన్నా, మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్నా, మీ దగ్గరికే సంక్షేమ పథకాలు రావాలన్నా బొత్స సత్యనారాయణను ఎమ్మెల్యేగా, జగన్మోహన్ రెడ్డిని సిఎంగాను గెలిపించుకోవాలని' అన్నారు. ఇందులో భాగంగా బైరిపురం యూత్, నాయకులు పప్పల గ్రహణేశ్వ రరావు, ఉప సర్పంచ్ పప్పల కృష్ణమూర్తి, వైస్ ఎంపిపి కందుల పార్వతి, కందుల మళ్ళీ కార్జునరావు, సింగారప్పు రామకృష్ణ పప్పల సుధీర్ నాయుడు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా సందీప్ బైరిపురం గ్రామ దేవత కొట్టపోలమ్మ గుడిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, ఎస్‌వి రమణరాజు, కోట్ల వెంకటరావు, బూర్లె నరేష్ కుమార్, సరిది రమేష్, బాలి బంగారు నాయుడు, బాలి మహేష్, మండల సత్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొత్స సందీప్

వైసిపి ఇంటింటి ప్రచారం

డెంకాడ: మండలంలోని డి తాళ్లవలస, కొండరాజుపేట గ్రామాల్లో సోమవారం ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, ఎమ్మెల్యే తనయుడు బడ్డుకొండ మణిదీప్ నాయుడు సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడుని, ఎమ్‌పిగా బెల్లాన చంద్రశేఖర్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, తాళ్లవలస సర్పంచ్ తోరువతు త్రిమూర్తులు, కొండరాజుపేట సర్పంచ్ సరగడ బంగారు రెడ్డి, నాయకులు డెక్క వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పథకాలు

బొబ్బిలి: రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందించిన ఘనత వైసిపికే దక్కుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు తెలిపారు. పట్టణంలోని 30వ వార్డులో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించేందుకు ప్రజలు, యువత సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, శంబంగి శ్రీకాంత్, కౌన్సిలర్ వి.వనజకుమారి పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

కొత్తవలస : కొత్తవలస పంచాయతీ పరిధిలో చింతలదిమ్మలో వైసిపి నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, జెడ్‌పిటిసి నీలంశెట్టి గోపమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, వైసిపి మండల అద్యక్షుడు ఒబ్బిన నాయుడు, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి బొంతల వెంకటరావు, గొరపల్లి రవి, కొత్తవలస సర్పంచ్ ఎం.వై.రామస్వామి, బోడల సురేష్, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేయాలి

నెల్లిమర్ల: పంచాయతీ కార్యదర్శులు మే 5వ తేదీ నాటికి పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలని ఎంపిడిఒ జి.రామారావు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో డిబిటి పద్ధతిలో జమ చేయాలన్నారు. దీర్ఘ కాల వ్యాధులతో బాధపడుతున్న వారు, వికలాంగులకు వారి ఇంటికి వెళ్ళి కార్యదర్శులు పింఛన్లు పంపిణీ చేయాలని తెలిపారు. డిబిటి పద్ధతిలో పింఛన్లు జమ కాని వారికి పంచాయతీ కార్యదర్శులు వెళ్ళి ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఒపిఆర్‌డి కె. సింహాద్రి పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి-బొబ్బిలి

మున్సిపాలిటీలో రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి... శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని మహారాణిపేట, గొల్లవీధి, అప్పయ్యపేట ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. మురుగునీటి కాలువలలో ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమెతో శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

పింఛన్ల కోసం సచివాలయాలకు రావద్దు

బొబ్బిలి: పింఛన్ల కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సచివాలయాలకు రావద్దని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మంచానికి పరిమితమైన వృద్ధులు, వికలాంగులకు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇస్తారని, మిగిలిన వారికి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. బ్యాంకు ఖాతాలో వేసిన నగదు రిజెక్ట్ అయితే సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి పంపిణీ చేస్తారని, ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు.

సిఎం సభ ఏర్పాట్లు పరిశీలన

బొబ్బిలి: బొబ్బిలిలో బుధవారం జరిగే సిఎం జగన్ ఎన్నికల సభ ఏర్పాట్లను జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పరిశీలించారు. పట్టణంలో బలిజిపేట రోడ్డులో వాటర్ ట్యాంకు వద్ద చేస్తున్న ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. రాజా కళాశాల మైదానం పక్కనున్న ఖాళీ స్థలంలో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మావుడి శ్రీనివాసునాయుడు, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, పార్వతీపురం నియోజకవర్గ పరిశీలకులు తూముల భాస్కరరావు, జెసిఎస్ పట్టణ కన్వీనర్ ఆర్.విస్సు, పాల్గొన్నారు.

1 నుంచి వేసవి క్రీడా శిక్షణ

ప్రజాశక్తి - చీపురుపల్లి

మే 1 నుంచి విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు శిక్షకులు స్వరూప్, వేణులు తెలిపారు. జూన్ 12 వరకూ విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, కబడ్డీ, బాల బ్యాడ్మింటన్ తదితర క్రీడలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ఉంటాయని అన్నారు. 10 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వయసున్న వారు ఈ క్రీడా శిక్షణలో పాల్గొనవచ్చని తెలిపారు. శిక్షకులుగా తమతో పాటు మురళి, ప్రవల్లిక, సతీష్, మౌణిక, పవన్, మణికంఠ, సత్యనారాయణ, సాయికుమార్, మహేష్‌లు వ్యవహరిస్తారని వారు తెలిపారు.

తెట్టంగిలో జూనియర్ కాలేజీ ప్రారంభం

ప్రజాశక్తి - గుర్ల

మండలంలోని తెట్టంగి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఈ విద్య సంవత్సరం నుంచి ఇంటర్మీడియేట్ కోర్సులు ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సోమవారం స్కూల్ సిబ్బందితో పాటు గుజ్జంగివలస, కొండగండ్రేడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇంటర్మీడియట్ కోర్స్‌ను ప్రారంభించామన్నారు. విద్యార్థులలో అవగాహన కల్పించి ఉత్సహం ఉన్న విద్యార్థులను ఇంటర్మీడియట్‌లో జాయిన్ చేసుకోవాలన్నారు. జూనియర్ కాలేజీకి సంబందించిన బోధన సిబ్బందిని కేటాయించాల్సి ఉందన్నారు. సిబ్బంది వచ్చేవరకు ఇక్కడ ఉన్న సిబ్బందితో తరగతులు నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ విద్య సంవత్సరానికి ఎంపిసి, సిఇసి, గ్రూప్‌లలో ప్రవేశాలు జరుగుతాయన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగం

వంగర: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఐపిఎస్ అధికారి సచ్చింద్ర పాటిల్ అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని లక్షింపేట గ్రామంలో ఆయన సోమవారం పర్యటించారు. పలు వీధుల్లో తిరిగి అక్కడ గ్రామస్తులతో మాట్లాడి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఓటర్లకు గాని, ఇతర వ్యక్తులకు గాని ఏదైనా సమస్య ఉంటే 7075196060 కాల్ చేయవచ్చని సూచించారు. రాజాం రూరల్ సిఐ శ్రీనివాస్‌తో మాట్లాడుతూ లక్షింపేటలో ఉన్న పోలీస్ పికెట్‌కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు చిరంజీవి పడాల్, వంగర ఎస్ ఐ. వైవి జనార్ధన్ పాల్గొన్నారు.

సెంచూరియన్ సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

గొట్లాం గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో అమలు చేస్తొన్న కోర్సులు, ప్రయోగశాలలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ల ఎజిఎం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీకి నిత్యావసరాల వితరణ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

దన్నానపేటకు చెందిన దువ్వి పైడమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆ గ్రామ వైసిపి నాయకులు, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ అట్టాడ అప్పలనాయుడు బాధితురాలికి నెలకు సరిపడే నిత్యావసరాలు సరుకులను సోమవారం అందించారు. ఈ కార్యమంలో కర్రోతు కూర్మరావు, బూర గోవింద యువకులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశమివ్వండి : రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు

నియోజకవర్గంలో గిరిజనుల కష్టసుఖాలు బాగా తెలిసినోడినని, తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర అన్నారు. సోమవారం ఆయన మండలంలోని అన్నంరాజువలస పంచాయతీ పరిధిలో గల చీపురు వలస, రెయ్యావానివలస, గాదెలవలస గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వ హయాంలోనే గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం హయాంలోనూ ఇన్ని సంక్షేమ పథకాలు అందలేదని చెప్పారు. ఈ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు. ఎమ్మెల్యేగా తనని, ఎంపి అభ్యర్థి తనూజారాణికి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆర్నిపిల్లి మురళి, ఎంపిటిసి సభ్యులు సీదరపు అనూష పాల్గొన్నారు.

21వ వార్డులో వైసిపి ప్రచారం

రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు ఓటు వేయాలని పట్టణ జెసి ఎస్ కన్వీనర్ గిరిరఘు కోరారు. సోమవారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి 21వ వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.

కురుపాం : మండలంలోని జి.శివడ, గుజ్జువాయి, వలస బల్లేరు, ఊసకొండ పంచాయితీల్లో గల పలు గిరిజన గ్రామాల్లో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తమకు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి సీనియర్ నాయకులు గురుబిల్లి రాజారావు, సర్పంచులు బి.మిన్నారావు, హెచ్.నాగేశ్వరరావు, ఎంపిపి శెట్టి పద్మావతి, జిల్లా షేక్ నిసార్ , పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శృంగవరపుకోట : నాయీ బ్రాహ్మణులను గుర్తించి ఆదరించిన పార్టీ వైసిపి అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆపార్టీ కార్యాలయంలో నాయీ బ్రాహ్మణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో నాయీ బ్రాహ్మణులను గుర్తుంచి, ఆదరించి, అక్కున చేర్చుకున్న ఒకే ఒక్క నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘ పెద్దలు మాట్లాడుతూ మాకు అనేక రకాలగా ఆదరించి మమ్మలిని గుర్తించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును, ఎంపిగా ఝాన్సీలక్ష్మిని గెలిపించుకుంటామని తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఆతవ రమేష్, నియోజకవర్గ కన్వీనర్ కోడూరు శ్రీనివాస్, సన్యాసిరావు, ఈశ్వరరావు, శివ, ఐదు మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.





సాలూరులో ప్రచారం చేస్తున్న రాజన్నదొర; ఎస్‌కోటలో నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులతో బ్రోచర్‌ను విడుదల చేస్తున్న శ్రీనివాసరావు

నేడు రాజ్యాంగ పరిరక్షణ హక్కుల వేదిక నాయకుల పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ పాల్గొంటారని తెలిపారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోరుకొనే మేధావులు, యువత, ఉద్యోగులు, కార్మికులు, ప్రజలంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి, రాజశేఖర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంటౌన్ : మరోవైపు ఆంధ్రరాష్ట్ర ప్రజల హక్కుల ఆత్మగౌరవ యాత్ర పేరిట ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ నాయకత్వాన బృందం జిల్లాకు రానుంది. విజయనగరంలో పర్యటన అనంతరం ఎచ్చెర్ల, శ్రీకాకుళం, మీదుగా మన్యం జిల్లా కురుపాం మీదుగా పార్వతీపురం చేరుకుంటారు. ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు ప్రొఫెసర్ అప్పలనాయుడు, డాక్టర్ జశ్వంత్‌నాయుడు, ప్రముఖ వైద్యులు, సామాజిక సేవలకులు డాక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొంటారు.

ఇక సమరమే

(మొదటిపేజీ తరువాయి

స్వతంత్ర్య అభ్యర్థులు మొత్తంగా 15 మంది బరిలో నిలిచారు. వైసిపి నుంచి బెల్లాన చంద్రశేఖర్, టిడిపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు, కాంగ్రెస్ నుంచి బొబ్బిలి శ్రీను ఉన్నారు. ప్రధాన పోటీ వీరి మధ్యే ఉండనుంది. బి ఎస్ పి తరపున బీరుబండి ప్రకాష్ పోటీలో ఉన్నారు

విజయనగరం జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలకు మొత్తం 77 మంది పోటీ పడుతున్నారు. విజయనగరం అసెంబ్లీ స్థానంలో 15 మంది అభ్యర్థులు, శంగవరపుకోట లో 12, నెల్లిమర్ల లో 12, గజపతినగరం లో 13, చీపురుపల్లి లో 7, రాజాం లో 10, బొబ్బిలిలో 8 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి ఆరుగురు అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. వారిలో మండల శ్రీనివాసరావు (విజయనగరం), కొట్యాడ రమాదేవి, వబ్బిన సతీష్ (శృంగవరపుకోట), కోలా వర్షిణి (నెల్లిమర్ల), గుడివాడ షణ్ముఖరావు (చీపురుపల్లి), ముగడ వెంకటరమణ (బొబ్బిలి) ఉన్నారు. అత్యధికంగా విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో 15 మంది నిలవగా, అత్యల్పంగా చీపురుపల్లిలో ఏడుగురు, బొబ్బిలిలో 8 మంది చొప్పున బరిలో ఉన్నారు.

విజయనగరం అసెంబ్లీకి 15 మంది పోటీ

విజయనగరం అసెంబ్లీ స్థానానికి 15 మంది బరిలో నిలిచారు. వీరిలో 9 మంది వివిధ పార్టీల అభ్యర్థులు, ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. వైసిపి నుంచి కోలగట్లవీరభద్రస్వామి, టిడిపి నుంచి పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కాంగ్రెస్ నుంచి సుంకరి సతీష్‌కుమార్ నిలిచారు. వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థిగా టిడిపి రెబల్ మీసాల గీత పోటీలో ఉండడంతో ఇక్కడ చతుర్ముఖ పోటీ నెలకొంది.

ఎస్.కోట నియోజకవర్గంలో 12 మంది బరిలో నిలవగా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు, మరో ఆరుగురు వివిధ పార్టీలకు చెందిన వారు ఉన్నారు. వైసిపి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, టిడిపి అభ్యర్థి కోళ్ల లలితకుమారి, కాంగ్రెస్ నుంచి డాక్టర్ గేదెల తిరుపతి ఉన్నారు.

నెల్లిమర్ల నియోజకవర్గంలో 12 మంది పోటీలో ఉండగా, ఇద్దరు మాత్రమే స్వతంత్ర అభ్యర్థులు. మిగతా 10 మంది వివిధ పార్టీలకు చెందిన వారు. వైసిపి నుంచి బడ్డుకొండ అప్పలనాయుడు, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి, కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి నాగమణి ఉన్నారు.

గజపతినగరంలో 13 మంది పోటీలో నిలవగా, వీరిలో ఏడుగురు వివిధ పార్టీలకు చెందిన వారు కాగా, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. వైసిపి నుంచి బొత్స అప్పలనర్సయ్య, టిడిపి నుంచి కొండపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి డోల శ్రీనివాస్ ఉన్నారు.

చీపురుపల్లి నియోజకవర్గంలో ఏడుగురు అభ్యర్థులు బరిలో నిలవగా, ఒకరు మాత్రమే స్వతంత్ర అభ్యర్థి వైసిపి నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ, టిడిపి నుంచి కిమిడి కళా వెంకటరావు, కాంగ్రెస్‌నుంచి జమ్ము ఆదినారాయణ ఉన్నారు.

రాజాం నియోజకవర్గం బరిలో పది మంది నిలవగా, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు, ఆరుగురు వివిధ పార్టీలకు చెందిన వారు ఉన్నారు. వైసిపి నుంచి డాక్టర్ తలే రాజేష్, టిడిపి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్, కాంగ్రెస్ నుంచి కంబాల జయవర్ధన్ ఉన్నారు.

బొబ్బిలి నియోజకవర్గంలో 8మంది అభ్యర్థులు పోటీలో నిలవగా వీరిలో ఇద్దరు స్వతంత్రులు, ఆరుగురు వివిధ పార్టీలకు చెందిన వారు ఉన్నారు. వైసిపి అభ్యర్థి శంబంగి వెంకట చినప్పలనాయుడు, టిడిపి నుంచి ఆర్‌విఎస్‌కె రంగారావు, కాంగ్రెస్ నుంచి మరిపి విద్యా సాగర్ బరిలో ఉన్నారు.

విజయనగరం ఎమ్‌పి అభ్యర్థులు

అభ్యర్థి	పార్టీ
1.కలిశెట్టి అప్పలనాయుడు	టిడిపి
2.పీరుబండి ప్రకాశరావు	బిఎస్‌పి
3.బెల్లాన చంద్రశేఖర్	వైసిపి
4.బొబ్బిలి శ్రీను	కాంగ్రెస్
5.సామిరెడ్డి అచ్చయ్య నాయుడు	ఎస్‌పి
6.చిన్నం అరుణ కుమార్	జెబిపి
7.వంగపండు మహేశ్వరరావు	ఎన్ఎన్‌పి
8.సంభాన శ్రీనివాసరావు	వైఎస్‌పి
9.సఖినేటి అనంతరాజు	పిపిఐ
10.అల్లు శ్రీరాములు	స్వతంత్ర
11.తాడ్డి ఆదినారాయణ	స్వతంత్ర
12.పి.వి.ఎ ఆనందసాగర్	స్వతంత్ర
13.మరిశర్ల కృష్ణమూర్తినాయుడు	స్వతంత్ర
14.వేలూరి త్రినాథరావు	స్వతంత్ర
15.సియ్యాదుల ఎల్లారావు	స్వతంత్ర

అరకు ఎమ్‌పి అభ్యర్థులు

అభ్యర్థి	పార్టీ
1.గుమ్మ తనూజారాణి	వైసిపి
2.పి.అప్పలనర్స	సిపిఎం
3.కొత్తపల్లి గీత	బిజెపి
4.వారం అవస్యలహరి	బిఎస్‌పి
5.బడ్నాయన చంటి	జెబిఎన్‌జె
6.మెట్టు రాజబాబు	బిఎపి
7.జల్లి రాంబాబు	టిఆర్‌పి
8.ఊయక నిరీక్షణ	ఐపిపి
9.అతిధి	స్వతంత్ర
10.నిమ్మక జయరాజ్	స్వతంత్ర
11.మండల గిరిధరరావు	స్వతంత్ర
12.పాలక రంజిత్‌కుమార్	స్వతంత్ర
13.ఎస్.బాలకృష్ణ	స్వతంత్ర

పార్వతీపురం మన్యం జిల్లాలో...

పార్వతీపురం నియోజకవర్గంలో 10 మందికి గాను ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఇక మిగిలిన 8 మంది బరిలో నిలిచారు. వైసిపి నుంచి అలజంగి జోగారావు, బత్తిన మోహనరావు (కాంగ్రెస్), బోనెల విజయచంద్ర (టిడిపి) ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.

కురుపాం నియోజకవర్గం పరిధిలో ఏడుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. తోయిక జగదీశ్వరి (టిడిపి), పి.పుష్పశ్రీవాణి (వైసిపి), మండంగి రమణ (సిపిఎం) ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.

సీతంపేట : పాలకొండ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి బరిలో ఏడుగురు అభ్యర్థులు ఉన్నారు. విశ్వరాయి కళావతి (వైసిపి), సవర చంటిబాబు (కాంగ్రెస్), నిమ్మక జయకృష్ణ (జనసేన) ప్రధానంగా పోటీ పడనున్నారు.

సాలూరు : సాలూరు బరిలో ఉపసంహరణ అనంతరం ఏడుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. వైసిపి నుంచి డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, టిడిపి నుంచి గుమ్మిడి సంధ్యారాణి , కాంగ్రెస్ నుంచి ముువ్వల పుష్పారావు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన యువతి మృతి

ప్రజాశక్తి - భోగాపురం

మండలంలోని రాజాపులోవ గ్రామానికి చెందిన యువతి ఇంట్లో ఉరి వేసుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. దీనిపై ఎస్ఐ సూర్యకుమారి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చందక పుష్ప (18) అనే యువతికి వివాహమై భర్తతో విభేదాలు కారణంగా విడాకులు తీసుకుంది. ఏమైందో తెలియదు గానీ ఈనెల 23వ తేదీన ఇంట్లో ఉరి వేసుకుంది. కుటుంబ సభ్యుల వెంటనే తగరపువలసలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖలోని కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. దీనిపై తల్లి శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

పశువుల శాల, నాటుబళ్లు దగ్ధం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మండలంలోని ఒమ్మిలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో దుర్గాసి ఎర్రంనాయుడుకు చెందిన పశువుల శాల, రెండు నాటు బళ్ళు, టేకు కలప, ప్లాస్టిక్ పైపులు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.3.50 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతు తెలిపారు. శాలను ఆనుకుని ఉన్న రెండిళు పాక్షింగా దెబ్బతిన్నాయి. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు.

మాజీ ఆర్మీ ఉద్యోగికి గాయాలు

ప్రజాశక్తి - భోగాపురం

మండలంలోని జాతీయ రహదారిపై రాజాపులోవ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ ఆర్మీ ఉద్యోగికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో తగరపువలసలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖలోని నేవీ ఆసుపత్రికి తరలించారు. శ్రీకాకుళం జిల్లా జలుమూరుకు చెందిన నేతింటి వైకుంఠరావు (26) విశాఖపట్నం స్కూటీపై బయలుదేరారు. రాజాపులోవ వద్దకు వచ్చేసరికి బాలిక రోడ్డు దాటుతుండగా చీకట్లో కనబడకపోవడంతో స్కూటీ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో తలకు తీవ్రమైన గాయమైంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి)

హక్కులను కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోలక అవినాష్ కోరారు. కేదారిపురం, వంగర, నోంద్రుకోన పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం నాయకులు ఎం.సన్యాసిరావు, బి.రమేష్, బి.ఆడిత్తు, ఎం.నూకయ్య, పి.శ్రీరాములు, పి.ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

గరుగుబిల్లి : మరుపెంట పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బివి రమణ, కె.రవీంద్ర మాట్లాడుతూ సిపిఎం అభ్యర్థులుగా కురుపాం అసెంబ్లీ నియోజకవర్గానికి మండంగి రమణ, అరకు పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న పి.అప్పలనర్సను గెలిపించాలని కోరారు.

సీతంపేట : మండలంలోని కుసుమూరు, టిటుకుపాయి, కొత్తకోటలో ప్రచారం చేశారు. సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలనికోరారు. సిపిఎం మన్యం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం,తిరుపతిరావు, కాంగ్రెస్ అభ్యర్థి సవర చంటిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈతమాను గూడా పంచాయతీలో గురండి, పుట్టిగాం గిరిజన గ్రామాల్లో శ్రీకాకుళం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంగరాపు సింహాచలం ప్రచారం చేశారు.

సాలూరురూరల్ : మండలంలోని జిల్లెడువలస పంచాయతీ పరిధిలోని బెల్లపాక, బొడ్డపాడులో ఇండియా కూటమి అభ్యర్థుల తరపున గిరిజన సంఘం నాయకులు సీదరపు అప్పారావు, సిపిఎం మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు ప్రచారం నిర్వహించారు. సీదరపు మోహన్, గిమ్మెళ వెంకటేష్ పాల్గొన్నారు.

మెంటాడ: అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పాచిపెంట అప్పలనరసను గెలిపించాలని కోరుతూ మండలంలోని ఆగూరు, గుర్ల గ్రామాల్లో ఎన్నికల ప్రసారం నిర్వహించారు. ఈ ప్రాంత అబివృద్ధి చెందాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని, సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.శ్రీను, ఆర్.రాములు, హరికష్ణవేణి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



సుంకరి సతీష్ — కాంగ్రెస్ | కోలగట్ల వీరభద్రస్వామి — వైసిపి | అదితి గజపతిరాజు — టిడిపి

విజయనగరం

అభ్యర్థి	పార్టీ
1.పి.అదితి గజపతిరాజు	టిడిపి
2.అర్జి శివప్రసాద్	బిఎస్‌పి
3.కోలగట్ల వీరభద్రస్వామి	వైసిపి
4.సుంకరి సతీష్‌కుమార్	కాంగ్రెస్
5.కాళ్ల సూరిబాబు	జాతీయ జనసేన పార్టీ
6.చింతపల్లి దుర్గారావు	జైభీమ్‌రావ్ భారత్ పార్టీ
7.పెనుమత్స కరుణాకర్	సమాజ్ వాదీ పార్టీ
8.పోలిపల్లి కిరణ్ కుమార్	అఖిల్ భారతీయ జన సంఘ్
9.ఎం.బి.గురునాథశర్మ	యుగ తులసి పార్టీ
10.సురేష్ కందివలస	స్వతంత్ర
11.మీసాల గీత	స్వతంత్ర
12.భాస్కరరావు చింతపల్లి	స్వతంత్ర
13.దుడ్డు వెంకట రమణ	స్వతంత్ర
14.పడాల ఆదినారాయణ	స్వతంత్ర
15.పాండ్రంకి వెంకట రమణ	స్వతంత్ర



కంబాల రాజవర్ధన — కాంగ్రెస్ | తలే రాజేష్ — వైసిపి | కోండ్రు మురళీమోహన్ — టిడిపి

రాజాం

అభ్యర్థి	పార్టీ
1.కంబాల రాజవర్ధన	కాంగ్రెస్
2.కోండ్రు మురళీ మోహన్	టిడిపి
3.తలే రాజేష్	వైసిపి
4.బచ్చు బుద్దుడు	బిఎస్‌పి
5.కుప్పిలి చైతన్యకుమార్	జైభారత్ నేషనల్ పార్టీ
6.పొడుగు రామకృష్ణ	జైభీమ్‌రావ్ భారత్ పార్టీ
7.ఎన్ని రాజు	స్వతంత్ర
8.గండి అప్పారావు	స్వతంత్ర
9.మజ్జి గణపతి	స్వతంత్ర
10.మన్నేన రమేష్	స్వతంత్ర



మువ్వల పుష్పారావు — కాంగ్రెస్ | పీడిక రాజన్నదొర — వైసిపి | గుమ్మడి సంధ్యారాణి — టిడిపి

సాలూరు

అభ్యర్థి	పార్టీ
1.గుమ్మడి సంధ్యారాణి	టిడిపి
2.మువ్వల జ్ఞానప్రకాశ్	బిఎస్‌పి
3.మువ్వల పుష్పారావు	కాంగ్రెస్
4.పీడిక రాజన్న దొర	వైసిపి
5.పూసూరు సాయి	సమాజ్ వాది పార్టీ
6.కంచూరి బంగార్రాజు	స్వతంత్ర
7.కెల్లా మురళి	స్వతంత్ర



సరగడ రమేష్‌కుమార్ — కాంగ్రెస్ | బడ్డుకొండ అప్పలనాయుడు — వైసిపి | లోకం నాగమాధవి — జనసేన

నెల్లిమర్ల

అభ్యర్థి	పార్టీ
1.బడ్డుకొండ అప్పలనాయుడు	వైసిపి
2.ఎరుకొండ తేజారాణి	బిఎస్‌పి
3.సరగడ రమేష్ కుమార్	కాంగ్రెస్
4.అదపాక సూరిబాబు	రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా
5.కర్రి కృష్ణ	సమాజ్ వాదీ పార్టీ
6.టి నరసయ్య	జై భీమ్ రావ్ భరత్ పార్టీ
7.నడిపేన శ్రీను	అఖిల్ భారతీయ జన సంఘ్ పార్టీ
8.మజ్జి నాగమణి	జాతీయ జన సేన పార్టీ
9.లెంక మాధవి	నవరంగ్ కాంగ్రెస్ పార్టీ
10.లోకం నాగమాధవి	జన సేన పార్టీ
11.కందమ్మటిల్ జయేష్	స్వతంత్ర
12.పసుపులేటి సత్యప్రసాద్ బాబు	స్వతంత్ర



డోల శ్రీనివాస్ — కాంగ్రెస్ | బొత్స అప్పలనర్సయ్య — వైసిపి | కొండపల్లి శ్రీనివాస్ — టిడిపి

గజపతినగరం

అభ్యర్థి	పార్టీ
1.బొత్స అప్పలనరసయ్య	వైసిపి
2.కొండపల్లి శ్రీనివాస్	టిడిపి
3.చెల్లిబోయిన శ్రీను	బిఎస్‌పి
4.డోల శ్రీనివాస్	కాంగ్రెస్
5.కాకర్లపూడి సంధ్య	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
6.కిలపర్తి కుమార్ రాజా	సమాజ్ వాదీ పార్టీ
7.కొత్తలి గౌరినాయుడు	నవ భారత నిర్మాణ సేవా పార్టీ
8.పెంట శంకరరావు	జై భీమ్ రావ్ భరత్ పార్టీ
9.లెంక సూర్యారావు	జై మహా భారత్ పార్టీ
10.అప్పలనాయుడు కిలారి	స్వతంత్ర
11.కూర్మినాయుడు గాదాపు	స్వతంత్ర
12.తలుపుల శంకర రావు	స్వతంత్ర
13.ములగాడ దుర్గారావు	స్వతంత్ర



సవర చంటిబాబు — కాంగ్రెస్ | విశ్వసరాయి కళావతి — వైసిపి | నిమ్మక జయకృష్ణ — జనసేన

పాలకొండ

అభ్యర్థి	పార్టీ
1.విశ్వసరాయి కళావతి	వైసిపి
2.బిడ్డిక ఉమామహేశ్వరరావు	గోండవన దండకారణ్య
3.సవర చంటిబాబు	కాంగ్రెస్
4.నిమ్మక జయకృష్ణ	జనసేన
5.నిమ్మక కృష్ణ	జాతీయ జనసేన
6.కద్రక జైపాల్	నవరంగ కాంగ్రెస్
7.ఊయక భానుచందర్	బిఎస్‌పి

అభ్యర్థులు వీరే

సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. బరిలో నిలిచే అభ్యర్థులెవరో తేలిపోయింది. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ఈ పట్టికల్లో చూడొచ్చు. పాలకొండ మినహా అన్ని చోట్లా స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు.



జమ్ము ఆదినారాయణ — కాంగ్రెస్ | బొత్స సత్యనారాయణ — వైసిపి | కిమిడి కళా వెంకటరావు — టిడిపి

చీపురుపల్లి

అభ్యర్థి	పార్టీ
1.జమ్ము ఆదినారాయణ	కాంగ్రెస్
2.కిమిడి కళావెంకటరావు	టిడిపి
3.బొత్స సత్యనారాయణ	వైసిపి
4.సబ్బి సత్యనారాయణ	బిఎస్‌పి
5.కనిగిరి శ్రీనివాసరావు	జై భీమ్ రావ్ భారత్ పార్టీ
6.అదపాక సూరిబాబు	రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా
7.గురుగుబిల్లి అప్పలనాయుడు	స్వతంత్ర



బత్తిన మోహనరావు — కాంగ్రెస్ | అలజంగి జోగారావు — వైసిపి | బోనెల విజయచంద్ర — టిడిపి

పార్వతీపురం


అభ్యర్థి	పార్టీ
1.అలజంగి జోగారావు	వైసిపి
2.కుప్పిలి వెంకటరమణ	బిఎస్‌పి
3.బత్తిన మోహనరావు	కాంగ్రెస్
4.బోనెల విజయచంద్ర	టిడిపి
5.గుంట జ్యోతి	జైభీమ్
6.పొట్నూరు కిరణ్ కుమార్	జై భారత్ నేషనల్
7.గర్భాపు ఉదయభాను	స్వతంత్ర
8.గర్భాపు మోహనరావు	స్వతంత్ర



మండంగి రమణ — సిపిఎం | పాముల పుష్పశ్రీవాణి — వైసిపి | తోయక జగదీశ్వరి — టిడిపి

కురుపాం

అభ్యర్థి	పార్టీ
1.తోయక జగదీశ్వరి	టిడిపి
2.తాడంగి మిన్నారావు	బిఎస్‌పి
3.పి.పుష్పశ్రీవాణి	వైసిపి
4.మండంగి రమణ	సిపిఎం
5.అడ్డాకుల గీతారాణి	స్వతంత్ర
6.తాడంగి శ్రీహరిరావు	స్వతంత్ర
7.మోసూరు నాగభూషణ్	స్వతంత్ర



గేదెల తిరుపతి — కాంగ్రెస్ | కడుబండి శ్రీనివాసరావు — వైసిపి | కోళ్ల లలితకుమారి — టిడిపి

శృంగవరపుకోట

పార్టీ	అభ్యర్థి
1.కడుబండి శ్రీనివాసరావు	వైసిపి
2.కోళ్ల లలితకుమారి	టిడిపి
3.గేదెల తిరుపతి	కాంగ్రెస్
4.బోను కృష్ణ	బిఎస్‌పి
5.విన్నకోట జగన్నథరావు	సమాజ్ వాదీ పార్టీ
6.వెంకటరావు యల్ల	జాతీయ జనసేనపార్టీ
7.గొల్ల ఈశ్వరరావు	స్వతంత్ర
8.చిప్పాడ శేషగిరి రావు	స్వతంత్ర
9.పిడిది ఈశ్వరమ్మ	స్వతంత్ర
10.భాస్కరభట్ల పుష్పలత	స్వతంత్ర
11.లోకాభి రామకోటి కొట్యాడ	స్వతంత్ర
12.వారాది చిరంజీవి	స్వతంత్ర



మరిపి విద్యాసాగర్ — కాంగ్రెస్ | శంబంగి వెంకట చినప్పలనాయుడు — వైసిపి | బేబినాయన — టిడిపి

బొబ్బిలి

అభ్యర్థి	పార్టీ
1.మరిపి విద్యాసాగర్	కాంగ్రెస్
2.వి.ఎస్.కె.కె రంగారావు(బేబినాయన)	టిడిపి
3.శంబంగి వెంకట చినప్పలనాయుడు	వైసిపి
4.సవలాపురం రమణ	బిఎస్‌పి
5.కిరణ్ కుమార్ అరెడ్డి	సమాజ్‌వాదీ పార్టీ
6.మరడాన వెంకటనాయుడు	జై భీమ్‌రావ్ భారత్ పార్టీ
7.మర్రాపు భానుమూర్తి	స్వతంత్ర
8.ప్రశాంతి అకేటి	స్వతంత్ర

స్వతంత్ర అభ్యర్థులకు

రెండుసార్లు పట్టం

ప్రజాశక్తి-పాలకొండ

పాలకొండ నియోజకవర్గంలో 1952 ఎన్నికల నుంచి గత 2019 ఎన్నికల వరకు 15 సార్లు జరిగిన ఎన్నికల్లో రెండుసార్లు మాత్రమే స్వతంత్రులకు ఎమ్మెల్యేగా పట్టం కట్టారు. 1952లో పాలకొండ నియోజకవర్గం ఆవిర్భవించగా 1955లో కాంగ్రెస్ టికెట్ ఆశించి దక్కకపోవడంతో పైడి నరసింహ అప్పారావు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందారు. అదే విధంగా 1999లో పిజె అమృతకుమారికి పాలకొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ నిరాకరించడంతో ఆమె ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందారు. రెండుసార్లు కూడా కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన వాళ్లే ఇండిపెండెంట్‌గా గెలవడం కొసమెరుపు.



ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
మంగళవారం
30 ఏప్రిల్ 2024

జంఝావతిపై దొందూ... దొందే

- పట్టించుకోని వైసిపి, టిడిపి
- సాగునీటి కోసం నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూపులు
- పదేళ్లలో కనీసం నోరు మెదపని పుష్పశ్రీవాణి, జోగారావు



అసంపూర్తిగా నిలిచిపోయిన జంజావతి ప్రాజెక్టు

ఉమ్మడి విజయనగరం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జంఝావతి సాగునీటి ప్రాజెక్టుపై టిడిపి తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించగా, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి అస్సలు పట్టించుకోలేదు. దీంతో, సుమారు నాలుగున్నర దశాబ్దాలుగా ఈ ప్రాంతవాసులకు సాగునీటి వెతలు తప్పడం లేదు. టిడిపి పాలనలో 2016లో ఓసారి ప్రభుత్వం తరపున అప్పటి కేంద్ర మంత్రి హోదాలో జిల్లాకు చెందిన పూసపాటి అశోక్ గజపతిరాజు ఒడిశా ప్రభుత్వంతో చర్చలు జరపగా, మూడున్నరేళ్ల క్రితం సిఎం జగన్మోహన్‌రెడ్డి కూడా అక్కడి సిఎంను కలిసి మమ అనిపించారు. ఈ ప్రాజెక్టుపై ఇటు పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావుగానీ, అటు కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణిగానీ గత పదేళ్లగా ఒక్కసారి కూడా నోరు మెదపలేదు. అటు ప్రతిపక్ష టిడిపి కూడా ప్రశ్నించలేదు. దీంతో, జంఝావతి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా మిగిలిపోయింది. ఎన్నికల హామీగా మిగిలిపోయింది.

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి, కొమరాడ

పార్వతీపురం మన్యం జిల్లాలో కొమరాడ, పార్వతీపురం, సీతానగరం, మక్కువ, గరుగుబిల్లి మండలాల్లో సుమారు 24వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు మన్యం జిల్లా కొమరాడ మండలం రాజ్యలక్ష్మీపురం వద్ద నాగావళి నదికి ఉపనదిగా పేరొందిన జంఝావతిపై జలాశయాన్ని రూ.13.50కోట్ల అంచనా వ్యయంతో 1976లో తలపెట్టారు. అప్పటి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు ఇందుకు చొరవ చూపించారు. ఈ జలాశయం పూర్తికావాలంటే ఒడిశా రాష్ట్రంలో 1175 ఎకరాలు ముంపునకు గురౌతాయి. ఆ పరిధిలోవున్న 250 కుటుంబాల వారు నిర్వాసితులుగా మారుతారు. అప్పట్లో చాలా వరకు పరిహారం చెల్లించడంతో చాలా గ్రామాలు ఖాళీచేసి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాయి. ఒకే ఒక్క గ్రామంలోని ప్రజానీకం ఖాళీ చేసేందుకు నిరాకరించాయి. ఈ నెపంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో, తాత్కాలికంగా కొమరాడ, పార్వతీపురం, సీతానగరం మండలాల్లో 12వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రబ్బరు డ్యాం నిర్మించారు. ఇందులోనూ 6వేల ఎకరాలు నేరుగా రబ్బరుడ్యాం (లోలెవెల్ కెనాల్) ద్వారాను, మరో 6వేల ఎకరాలు ఎత్తిపోతల పథకం (ఎడమ కాలువ, హైలెవెల్ కెనాల్) ద్వారా మొత్తంగా 12వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

అనంతరం తగినన్ని నిధులు మంజూరు చేయక పోవడం, మోటార్లు పనిచేయక పోవడం, విద్యుత్ బిల్లులు చెల్లించక పోవడం వంటి కారణాల వల్ల హైలెవెల్ కెనాల్ ద్వారా చుక్కనీరు అందే పరిస్థితి లేదు. లోలెవెల్ కెనాల్ పూర్తిగా నిర్మించకపోవడం, నిర్మించిన కాలువనూ ఆధునీకరించకపోవడం వల్ల కేవలం కొమరాడ మండలంలో 2,500 ఎకరాలకు మించి సాగునీరు అందడం లేదు. ఈ నేపథ్యంలో ఒడిశాతో నెలకొన్న చిన్నపాటి వివాదాన్ని పరిష్కరిస్తే మూడు మండలాలు సస్యశ్యామలమౌతాయని, ఇప్పటికైనా స్పందించి వివాదాన్ని పరిష్కరించాలని చాలా కాలంగా జిల్లా వాసులు కోరుతున్నారు. ఎన్నో సార్లు వినతులు, నిరసన కార్యక్రమాలు సైతం రైతుసంఘం, రైతాంగం చేపట్టింది. 2016లో టిడిపికి చెందిన అప్పటి కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, శ్రీకాకుళం ఎంపి కె.రామ్మోహన్ నాయుడు, అప్పటి పార్వతీపురం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బొబ్బిలి చిరంజీవులు, ద్వారపురెడ్డి జగదీష్, ఇంజినీరింగ్ అధికారులతో కూడిన కేంద్ర బృందం ఒడిశా సిఎం నవీన్ పట్నాయిక్‌ను కలిసి ఏదో చేస్తున్నట్టు హడావుడి చేశారు. ఆ తరువాత పట్టించుకోలేదు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా మూడున్నరేళ్ల క్రితం భువనేశ్వర్ వెళ్లి చర్చలు జరిపినట్టు ఫోటోలు విడుదల చేసినప్పటికీ నేటికీ అతీగతీ లేదు. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్యవున్న చిన్నపాటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చొరవ చూపలేదు. ఫలితంగా పార్వతీపురం మన్యం జిల్లాకు సాగునీటి వెతలు తప్పడం లేదు.



ప్రతిసారి ఒకే చోట పనిచేస్తున్న దంగభద్ర వద్ద కాలువ

పాలకులు పట్టించుకోవడం లేదు

జంఝావతి ప్రాజెక్టు కింద తమ భూములున్నాయన్న పేరు తప్ప ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందడం లేదు. ప్రభుత్వ లెక్కల్లో మాత్రం తమ భూములకు నీరు అందిస్తున్నట్టు తప్పుడు లెక్కలు చూపుతున్నారు. ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ఎలాగూ ప్రయత్నించడం లేదు. కనీసం మోటార్లు, ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లు, బాగుచేస్తే జలాశయానికి కూతవేటు దూరంలోవున్న మాకు సాగునీరు అందేది. పాలకులు పట్టించుకోక పోవడమే ఇందుకు కారణం.

- హిమరక రామారావు, దంగభద్ర గ్రామం

భూములు కోల్పోయినా సాగునీరు ఇవ్వలేదు

జంఝావతి ప్రాజెక్టు, కాలువల నిర్మాణం కోసం భూములు వదులుకున్నాం. అప్పట్లో పరిహారం కూడా పెద్దగా ఇవ్వలేదు. మిగిలిన భూములకు సాగునీరు అందుతుందనే ఆశతో భూములిచ్చేందుకు వెనుకాడలేదు. ఎమ్మెల్యేల చేతగానితనం, ప్రభుత్వాలకు పట్టకపోవడం వంటి కారణాల వల్ల ప్రాజెక్టు పూర్తికాలేదు. 12వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నా రబ్బరు డ్యాం లక్ష్యం కూడా నెరవేరలేదు.

- కె.శ్రీనివాసరావు, అర్తం గ్రామం, కొమరాడ మండలం



విజయనగరంలో ప్రచారంలో మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అదితి గజపతిరాజు



శృంగవరపుకోటలో ప్రచారంలో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు

యుపిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - పాలకొండ

స్థానిక నగర పంచాయతీ పరిధిలోని నీలమ్మకాలనీలో గల పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాధరావు సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలోని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. ఈ సందర్భంలో వైద్యాధికారి కొక్కిరపాటి తేజ్ రతన్ రాజ్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

1న రెండో విడత ర్యాండమైజేషన్ : ఆర్‌ఒ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మే 1న జరగనున్న రెండో విడత ర్యాండ్ మైజేషన్ సమావేశానికి అసెంబ్లీ బరిలో నిలిచిన అన్ని పార్టీల అభ్యర్థులూ హాజరు కావాలని ఆర్‌ఒ ఎం.నూకరాజు కోరారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీల అసెంబ్లీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఒ నూకరాజు, ఎఆర్‌ఒ ధర్మ రాజు మాట్లాడుతూ మే 1న కలెక్టర్ కార్యాల యంలో ఎన్నికల పరిశీలకులు రెండో విడత ర్యాండ్ మైజేషన్ సమావేశం నిర్వహిస్తారని బరిలో నిలిచిన అభ్యర్థులు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలు వ్యయ పరిశీలకుల వద్ద మే 6, 11తేదీల్లో సమర్పించాలని తెలిపారు. కాగా బిఎల్‌ఒల ద్వారా ఓటర్ స్లిప్పులు రేపటి నుంచి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-రామభద్రపురం

మండల కేంద్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచి నూతనంగా ఆరంభిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆదరణ లభించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ డిఇఒ మోహనరావు హైస్కూల్ హెచ్‌ఎంలను ఆదేశించారు. సోమవారం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎంఇఒ తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది నుంచి ఎంపిసి, సిఇసి గ్రూపులతో ఇంటర్ తరగతులు ప్రారంభానికి ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు.ప్రభుత్వ రాయితీలు, సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సదుపాయాలు తెలియజేయాలన్నారు. ఇక్కడ నెలకొల్పే కళాశాల పేద విద్యార్థులకు ఒక వరం లాంటిదని ప్రకటించారు.

స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తు

ప్రజాశక్తి- శృంగవరపుకోట

నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొట్యాడ లోకాభి రామకోటికి గాజుగ్లాసు గుర్తును ఎన్నికల అధికారులు కేటాయించారు. ఇదివరకు రామకోటి జనసేన పార్టీ మండల అధ్యక్షులుగా పనిచేశారు. గాజుగ్లాసు గుర్తు రావడంతో రామకోటి అభిమానుల్లో ఆనందం వ్యక్తమైంది.

గ్రామాల్లో దండోరా వేయించాలి

ప్రజాశక్తి- వీరఘట్టం

పింఛన్ల పంపిణీకి సంబంధించి గ్రామాల్లో దండోరా వేయించాలని ఎంపిడిఒ ఎంవిబి సుబ్రహ్మణ్య సచివాలయ కార్యదర్శులకు ఆదేశించారు. సోమవారం వీడియో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయ కార్యదర్శులు సోషల్ వెల్ఫేర్ సహాయకులతో మాట్లాడారు. పింఛనుదారులు సచివాలయాలు వద్దకు రాకుండా దండోరా ద్వారా తెలియజేయాలని తెలిపారు. మండలంలోని 10,500 మంది పింఛనుదారులు ఉన్నారని, వీరిలో 2106 మంది ఇళ్లకు వెళ్లి పింఛన్లు ఇవ్వాలని, మిగిలిన వారికి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంపై పింఛనుదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఒకవేళ పింఛన్ దారులకు బ్యాంకు ఖాతాలు లేకపోతే అవి కూడా వారి ఇంటికి వద్దకు వెళ్లి పంపిణీ చేయాలని సూచించారు. ఏది ఏమైనా పింఛన్ల విషయంలో నిర్లక్ష్యం చూపితే సంబంధిత కార్యదర్శుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కోటదుర్గమ్మ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-పాలకొండ

పట్టణంలోని కోటదుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపు సోమవారం జరిగింది. మార్చి 28 నుండి నేటి వరకు హుండీ ఆదాయం 33 రోజులకు గాను 33 గ్రాముల బంగారం, ఒక కేజీ 700 గ్రాముల వెండితో పాటు, మూడు లక్షల తొంభై ఆరు వేల నూట ఇరవై ఏడు రూపాయలు లభించింది. మాన్యం జిల్లా దేవాదాయ శాఖ సీనియర్ సహాయకులు వై.ఇందిర పర్యవేక్షణలో ఎన్‌ఎస్ఐ ధర్మారావు సమక్షంలో ఈ లెక్కింపు జరిగింది.

ఓటుతోనే రాక్షసపాలన నుంచి విముక్తి

టిడిపి ప్రచారంలో అభ్యర్థులు

ప్రజాశక్తి- చీపురుపల్లి

రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలన నుంచి విముక్తులవ్వాలంటే సైకిల్ గుర్తుకి ఓటెయ్యాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళావెంకటరావు అన్నారు. సోమవారం మండలంలోని దేవరపొదిలాం, చొక్కరపాలెం గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న మహిళలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

గిరిశిఖర ప్రాంత సమస్యలకు ప్రాధాన్యత

రామభద్రపురం: గిరిశిఖర ప్రాంత సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరిస్తానని టిడిపి బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన హామీఇచ్చారు. మండలంలోని ఎనుబరువు, ఆర్.చింతలవలస గిరిజన గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు చింతల రామకృష్ణ, మడక తిరుపతి నాయుడు, కర్రోతు తిరుపతిరావు, కనిమెరక శంకరరావు, గ్రామ నాయకులు బోయిన లూర్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండ్రుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

వంగర: రాజాం నియోజకవర్గ టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొండ్రు మురళీమోహన్‌కు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మాజీ జెడ్‌పిటిసి బొత్స వాసుదేవరావునాయుడు మండలంలోని కొప్పర వలసలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పిన్నింటి మోహనరావు, యలకల దుర్గబాబు పాల్గొన్నారు.

ప్రజలను నిండా ముంచిన జగన్

గజపతినగరం : మండలంలోని కెంగువ, రంగుపురం, కొత్తవలస, ముచ్చర్ల గ్రామాల్లో టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు అట్టాడ లక్ష్మణ్‌నాయుడు, శ్రీదేవి, మక్కువ శ్రీధర్ పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని సోంపురం, అరిగిపాలెం, ఆతవ గ్రామాల్లో సోమవారం రాత్రి టిడిపి మండల అధ్యక్షులు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో టిడిపి



వేపాడ... ఆతవలో ప్రచారం చేస్తున్న లలితకుమారి

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కోళ్ల లలితకుమారిని, ఎమ్‌పి అభ్యర్థిగా ఎం. శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బైరవనేని శ్రీనాగి దాసరి లక్ష్మి, పి. రమణ, రమణమూర్తి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో టిడిపి ఇంటింటి ప్రచారం

వేపాడ: మండలంలోని బల్లంకి, బానాది గ్రామాల్లో టిడిపి మహిళా నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారిని, ఎమ్‌పిగా శ్రీభరత్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అవేర్నెస్ కమిటీ ఛైర్‌పర్సన్ గొంప తులసి, లలిత కుమారి చెల్లెలు రాధిక నాయుడు, బల్లంకి, బానాది టిడిపి మహిళా సభ్యులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని కామన్నదొరవలస, పాపమ్మవలస, గుచ్చిమి గ్రామాల్లో మండల టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యంనాయుడు, వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ లక్ష్మణరావు, బుడితి గోపాలకృష్ణ, మరడాన గౌరు నాయుడు, బూరడ చిరంజీవి, మరిశర్ల సంజీవినాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : కురుపాం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తోయక జగదీశ్వరిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ పిలుపునిచ్చారు. మండలంలోని బిత్తరపాడు, నిమ్మలపాడు, బట్ల భద్ర, సీమనాయుడు వలస, బాసంగి, పెదమేరంగిలో నాయకులు, కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదీశ్వరికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించే బాధ్యత మీరంతా వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జగదీశ్వరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏళ్ల తరబడి ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాచిపెంట: మండలంలోని పనుకువలస పంచాయతీ కందిరివలస, గుంట మామిడి వలస, కోస్ట్ వలస, చిన్న చీపురువలస, పెద్ద చీపురువలస, పాచిపెంట పంచాయతీ గడివలస, కూనంబందవలస, గార్లవలస, కర్రివలస పంచాయతీ ఇటికిలు వలస, చాకిరాయి వలస తదితర గ్రామాల్లో టిడిపి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి సోమవారం ఆమె ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌పి భంజ్‌దేవ్, మండల టిడిపి నాయకులు పిన్నింటి ప్రసాద్ బాబు, నాయకులు ముఖీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

మక్కువ: మండలంలోని వైసిపికి చెందిన చెముడు ఎంపిటిసి సభ్యుడు చింతల గోపాలకృష్ణ, కొయ్యన్నపేట పంచాయతీ మాజీ సర్పంచ్ కొయ్యన కాశీ విశ్వనాథం తమ అనుచరులతో సోమవారం టిడిపిలో చేరారు. సాలూరు నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జి.వేణుగోపాలనాయుడు, సీనియర్ నాయకులు ఎం.ప్రసాదరావు నాయుడు, బొంగు వాసుదేవరావు, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి- డెంకాడ

నెల్లిమర్లని రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి అన్నారు. జన విజయ యాత్రలో భాగంగా మండలంలోని చింతలవలస, రఘుమండ గ్రామ పంచాయ తీలలో ఆమె సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గత ఐదేళ్లగా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కరువయ్యాయని, కనీసం దోమల మందు కూడా కొట్టించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు గత ఐదేళ్లగా ఎప్పుడైనా ప్రజాక్షేత్రంలో కనిపించారా? ప్రజల సమస్యలను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. ఈసారి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ



చింతలవలసలో ప్రచారం చేస్తున్న జనసేన అభ్యర్థి మాధవి

కార్యక్రమంలో మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు పల్లె భాస్కరరావు, నాయకులు కలిదిండి పాణిరాజు, పిన్నింటి తమ్ము నాయుడు, జనసేన మండల కో ఆర్డినేటర్ పైలా శంకర్, ఉత్తరాంధ్ర మహిళ రీజినల్ కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మి రాజ్, పిన్నిటి రాజారావు, అట్టాడ ప్రమీల పాల్గొన్నారు.

రోగులకు తాగునీరేది?

ప్రజాశక్తి-వేపాడ

వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద తాగునీటి సదుపాయం కోసం 500 లీటర్ల ట్యాంకును ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ట్యాంకును ఎంపిపి సత్యవంతుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పల నాయుడు అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారం భించిన కొద్దిరోజుల్లోనే అది మూలకు చేరింది. దీంతో వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు తాగునీరు కరువైంది. రోగులు బయట షాపుల్లో వాటర్ బాటిళ్లు, ప్యాకెట్లు కొనుగోలు చేయాల్సి వస్తోంది.



మూలకు చేరిన ట్యాంక్

ఆక్రమణలో కాలువ

ప్రజాశక్తి- తెర్లాం

మండలంలో తెర్లాం లో ఉన్న దాసరిబంద జల ఆధార కాలువ అక్రమ కట్టడాలతో కుచించుకు పోయింది. వెంటనే అక్రమ కట్టడాలను నిరోధించాలని ఆయకట్టు రైతులు బి.అప్పలనాయుడు, మెండు రాము, బోన్ సురేష్, రాము.. బొబ్బిలి ఆర్‌డిఒ, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆక్రమణలతో కాలువ నుంచి నీరు సరిగా రాదని రైతులు వాపోయారు. వెంటనే కట్టడాలను తొలగించాలని కోరారు.


కాంగ్రెస్ గెలుపుతోనే హోదా సాధ్యం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని ఇండియా వేదిక కాంగ్రెస్ అభ్యర్థి సరగడ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం థామస్‌పేట, కొండవెలగాడ, చంద్రంపేట గ్రామాల్లో సిపిఎం, సిపిఐ నాయకు లతో కలసి రమేష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి ఇండియా వేదికగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. గత పదేళ్లుగా బిజెపి, వైసిపి, టిడిపి రాష్ట్ర ప్రజలను ప్రత్యేకహోదా విషయంలో మభ్య పెట్టి మోసం చేశాయన్నారు. రాష్ట్రం బాగు పడాలంటే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదికగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్, సిపిఎం సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా

శృంగవరపుకోట: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పిస్తామని ఇండియా వేదిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గేదెల తిరుపతి అన్నారు. మండలంలోని ధర్మవరం, లక్కవరపుకోట మండలంలోని ఆయన సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్నే మార్చాలని యోచనలో ఉందన్నారు. అదానీ అంబానీలకు ఊడిగం చేస్తూ దేశంలో గల పరిశ్రమలన్ని దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ మోహన్ రెడ్డి ఎవరు గెలిచినా నరేంద్రమోడీకే మద్దతు ఇస్తారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మణిబాబు, నానాజీ, భద్రరావు తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్లలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీలు సహకరించాలని పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్ మెహర్ద అన్నారు. ఎన్నికల తుది పోటీ జాబితాలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు, రాజకీయ పార్టీల అభ్యర్థులతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులుగా మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ప్రదేశాల్లో ఎన్నికల ప్రచార రాతలు ఉండరాదన్నారు. ప్రచారంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా పాటించాలని ఆయన సూచించారు. కలెక్టర్, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రచారంలో ఆయా అభ్యర్థులు తమ ప్రచారానికి మాత్రమే కట్టుబడి ఉండాలన్నారు. ప్రచారానికి ముందస్తు అనుమతి ఉండాలని స్పష్టం చేశారు. ఒకే తేదీ, ఒకే సమయంలో అనుమతులు ఇవ్వడం జరగదని చెప్పారు. ఎక్కడా నియమాల ఉల్లంఘనలు ఉండరాదని, ఒకరిపై ఒకరు దూషణలు, హింస చెలరేగేలా ప్రచారం ఉండరాదని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో పాడేరు, అరకు, రంపచోడవరంల్లో అనుమతులు పొందేందుకు అవకాశం కల్పించామని చెప్పారు. సువిధ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశాలు లేనప్పుడు వాట్సప్ చేసేందుకు నెంబరుకు ఇస్తున్నామని, ఫాక్స్ రూపంలో కూడా సమర్పించ వచ్చని ఆయన తెలిపారు.

ఎఎస్ ఆర్ జిల్లాలో సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్

అల్లూరి సీతారామరాజు జిల్లా (ఎఎస్ఆర్)లో వివిధ పరిస్థితుల దృష్ట్యా పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటలు వరకు మాత్రమే జరుగుతుందని అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. ఎఎస్ఆర్ జిల్లాలో ఎన్నికల ప్రచారం మే 11న సాయంత్రం 4గంటలతో ముగుస్తుందని ఆయన చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పాలకొండ, కురుపాం, సాలూరు నియోజక వర్గాల పరిధిలో పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, పార్వతీపురం నియోజక వర్గంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందని ఆయన చెప్పారు. డిఆర్ఒ జి.కేశవ నాయుడు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

స్థానిక డివిఎం స్కూల్, కొత్తవలస, నర్సిపురంలో ఉన్న వివిధ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు డాక్టర్ ప్రమోద్ కుమార్, మహేంద్ర సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పక్కగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి సునీల్ షెరాన్, తహశీల్దార్ కె.ఆనందరావు, ఆర్ఐ రామకృష్ణ, టౌన్ ఎస్సై తదితర అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ తప్పిన విద్యార్థులకు 1నుంచి ప్రాక్టికల్స్

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

2024 సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన జనరల్, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల్లో ఫెయిల్ అయిన, హాజరుకాని విద్యార్థిని విద్యార్థులకు మే 1 నుంచి ప్రాక్టికల్స్ నిర్వహించ నున్నట్టు డిఇవిఒ డి.మంజులవీణ ఒక ప్రకటన లో తెలిపారు. జనరల్ కోర్సులకు సంబంధించిన బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రాక్టికల్స్‌ను పార్వతీపురంలోని వాసవీ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే ఒకేషనల్ ప్రాక్టికల్స్ సంబంధించి ఎంపిహెచ్‌డబ్ల్యు, ఎంఎల్‌టి, ఎల్‌ఎంఅండ్‌డి గ్రూపులకు పార్వతీపురంలోని వేదశ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల కేంద్రంగా, ఒఎఎస్, ఇటి గ్రూపులకు సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌గా, ఎంఅండ ్ఎఎల్‌టి, ఫిషరీష్, సిఇటి గ్రూపులకు చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌గా, సిపి అండ్ ఎం గ్రూప్‌నకు కురుపాం కెటిఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల సెంటర్‌గానూ, సిఎస్ఇ గ్రూపునకు పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) సెంటర్‌గా కేటాయించారు. జిల్లాలో గల జనరల్, ఒకేషనల్ విద్యార్థిని విద్యార్థులంతా ఈ విషయాన్ని గమనించి మీకు సంబంధించిన గ్రూపులు ప్రాక్టికల్స్ ఏ కళాశాలలో జరుగుతుందో ఆ కళాశాలకు హాజరు కావాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - గరుగుబిల్లి

స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జూన్ 11 వరకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈవేసవి శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు తెలిపారు. ఇప్పటికే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలిసి గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, ఆటల పోటీలు, తదితర కార్యక్రమాలను ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇకపై వైసిపి సేవలో వాలంటీర్లు

ప్రజాశక్తి - మక్కువ

ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, సేవలు అందిస్తూ ఇప్పటివరకు గడిపిన మండలంలోని వాలంటీర్లు ఇకపై వైసిపి సేవ చేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా బహిర్గతం చేశారు. మండలంలోని 17 సచివాలయాల పరిధిలోని 348 మంది వాలంటీర్లు సేవలందిస్తుండగా, ఇందులో సోమవారానికి 288 మంది తమ విధులకు రాజీనామా చేస్తున్నట్లు ఎంపిడిఒకు రాజీనామ పత్రాలు సమర్పించారు. ఇప్పటివరకు తామంతా ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా సేవలందించామని, కనీస గౌరవం కూడా దక్కడంలేదని అన్నారు. అలాగే తాము పని చేసే స్థానంలో ఫంక్షనల్ అసిస్టెంట్లను నియమిస్తూ అవమానం కలగాలని తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ రాజీనామా చేశామని తెలిపారు. అనంతరం మండల వైసీపీ నాయకులు రంగునాయుడు సమక్షంలో వైసిపి కార్యక్రమాల్లో పాల్గొని మళ్లీ వైసిపి జండా ఎగరేస్తామని ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఫోటోలు విడుదల చేశారు. ఇదిలా ఉండగ 278 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలు సమర్పించారని, వీటిని ఆమోదించినట్టు ఎంపిడిఒ తెలిపారు.

సీతానగరం : మండలంలోని గెడ్డలుప్పికి చెందిన ఏడుగురు వాలంటీర్లు తమ రాజీనామాలను ఎంపిడిఒ కె.ఈశ్వరరావుకు అందజేశారు. ఈ సచివాలయం పరిధిలో 11 మంది వాలంటీర్లు ఉండగా, వీరిలో కొత్తవలసకు చెందిన నలుగురు ఉన్నారు.


ఆస్పత్రికి వచ్చే రోగులతో మాట్లాడుతున్న డిఎంఒ జగన్మోహనరావు

సకాలంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలి

ప్రజాశక్తి - సీతానగరం

రోగనిర్ధారణ పరీక్షలు సకాలంలో నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు ఆదేశించారు. ఈ మేరకు ఆయన స్థానిక పిహెచ్‌సిని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జ్వర లక్షణాలతో అప్పుడే అక్కడకు వచ్చిన ఒక పాపకు ల్యాబ్ సిబ్బందిచే నిర్ధారణ పరీక్షలు చేయించి వాటి ఫలితాలను పరిశీలించారు. గర్భిణులతో మాట్లాడి మాతాశిశు సంరక్షణ కార్డులో వైద్య పరీక్షల వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వేసవి రీత్యా వడదెబ్బ, డీ హైడ్రేషన్ మొదలగు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, ఒఆర్ఎస్ అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని అన్నారు. గర్భిణీలకు, దీర్ఘ కాలిక రోగులకు సాధ్యమైనంత వరకు వారి పరిధిలోనే ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వలెన్స్ చేపట్టాలన్నారు. ల్యాబ్ రికార్డులు ఎంఎఫ్7, ఎంఎఫ్9 తనిఖీ చేశారు. బయట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున బుధ,శని వారాల్లో నిర్వహించే వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలను గ్రామాలో నిర్వహించాలన్నారు. ఆసుపత్రిలో అత్యవసర ప్రాథమిక చికిత్స సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పావని, సిహెచ్ఒ ఎస్వీ రమణ, సూపర్‌వైజర్ భవాని, వైద్య సిబ్బంది ఉన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులు వైసిపికి ఓటు వేయొద్దు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

వైసిపి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను మోసగించిందని, కావున ఆ బాధితువెవరూ వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయొద్దని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇవి నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గల ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటికీ బాధితులకు న్యాయం చేయలేదన్నారు. చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు ఇంతవరకు కూడా ఒక్కరూపాయి కూడా చెల్లించలేదన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో కూడా అగ్రిగోల్డ్ బాధితుల అంశాన్ని లేవనెత్తకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రూ.20 వేల కోట్ల ఆస్తులను సిఐడి అటాచ్మెంట్ చేసి ఉండీ కూడా కనీసం రూ.7 వేల కోట్లు బాధితులకు ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని ప్రశ్నించారు. యజమాన్యానికి తొత్తులుగా వైసిపి ప్రభుత్వం తయారైందని విమర్శించారు. కావున అగ్రిగోల్డ్ బాధితులంతా రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలనే విషయాన్ని త్వరలో రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తుందని, దానికి బాధితులు అంతాకట్టుబడి ఉంటామని అన్నారు. దీనిపై త్వరలో జిల్లా, నియోజకవర్గ కమిటీలు సమాయత్తం కావాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆర్వీస్ కుమార్, జిల్లా కార్యదర్శి సాలాపు అనంతరావు, పార్వతీపురం బ్రాంచి కార్యదర్శి బివి రమణ, నాయకులు సత్యానంద్ పాల్గొన్నారు.


తాగునీటి కోసం ఎదురుచూస్తున్న మహిళలు

కూర్మరాజుపేటలో దాహం కేకలు

అధికారుల నిర్లక్ష్యం పై గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి - సాలూరు

మండలంలోని కూర్మరాజుపేటలో గత కొద్దిరోజులుగా తాగునీటి కోసం మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సక్రమంగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. విద్యుత్ సరఫరా ఎప్పుడు ఉంటుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. తాగునీటి సరఫరాతో పాటు రాత్రి వేళల్లో కూడా పూర్తిగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గతంలో ఈ గ్రామానికి సాలూరు సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేది. పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న కూర్మరాజుపేటకు పట్టణ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగినంత కాలం ఎలాంటి సమస్యలు లేవు. కానీ కొద్దిరోజుల క్రితం ఈ గ్రామానికి విద్యుత్ సరఫరాను మామిడిపల్లి సబ్ స్టేషన్ నుంచి సరఫరా చేస్తున్నారు. దీంతో తరచుగా విద్యుత్ సరఫరాలో ఆటంకాలు కలుగుతున్నాయి. ఎప్పుడు విద్యుత్ సరఫరా ఉంటుందో తెలియని అయోమయంలో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పటిలాగే తమ గ్రామానికి సాలూరు సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అయినా విద్యుత్ అధికారులు స్పందించడం లేదు. అధికారులు తమ సమస్యలను పరిష్కరించకపోతే ఎడిఇ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు.

ఎల్విన్ పేటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని ఎల్విన్‌పేట పంచాయతీలో సోమవారం పారిశుధ్య పనులు చేపట్టారు. వీధి కాలువలు, బోర్ల వద్ద పేరుకుపోయి చెత్త, మురుగునీరు తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్.చైతన్య స్రవంతి మాట్లాడుతూ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు పారిశుధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రజలకు తాగునీరందిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో ఏ సమస్య ఉన్నా సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె చెప్పారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, శ్యామల, వార్డు మెంబర్లు ఉన్నారు.

ఇన్‌ఛార్జి డిప్యూటీ డిఇఒగా రాజ్ కుమార్

ప్రజాశక్తి - సాలూరు

పార్వతీపురం మన్యం జిల్లా డిప్యూటీ విద్యాధికారిగా స్థానిక మండల విద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పూర్తి అదనపు బాధ్యతలతో రాజ్ కుమార్‌కు డిఇఒగా బాధ్యతలను జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన్ను పట్టణ, మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పని చేసే రాజ్‌కుమార్‌కు మరిన్ని పదోన్నతులు రావాలని వారు ఆకాంక్షించారు.

ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - సీతంపేట

కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల భూదేవి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో మాట్లాడారు. కూటమిలో భాగంగా పొత్తు ధర్మం పాటించాలని, కూటమి ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలల్లోకి తీసుకువెళ్లాలని, పోల్ మేనేజ్మెంట్ బూత్‌ల్లో మంచిగా చేయాలని, సూపర్ సిక్స్ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సవర కుంపి, గిరిజన ప్రజాసమాఖ్య అధ్యక్షులు సవర మోహన్ పాల్, సవర కూర్మారావు, మాజీ ఎంపిటిసి బి.జయలక్ష్మి, మాజీ ఎంపిటిసి సవర మంగయ్య, మాజీ కోఆప్షన్ మెంబెర్ మూర మోహనరావు, మాజీ సర్పంచ్ సవర గంగయ్య, సవర మంగయ్య, వార్డు సభ్యులు సవర మల్లేష్, సవర వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఒపిఒలు రేపటిలోగా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేయాలి

ప్రజాశక్తి-విజయనగరం కోట

జిల్లాలో జరగనున్న సాధారణ ఎన్నికల విధుల్లో భాగంగా కొత్తగా ఇతర పోలింగ్ సిబ్బంది (ఒపిఒ)లుగా నియమితులైన వారు మే 1వ తేదీలోగా తమ ప్రాంత తహశీల్దారుకు పోస్టల్ బ్యాలెట్ కోసం తమ దరఖాస్తులను అందజేయవలసి వుంటుందని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలని తెలిపారు.

పోలింగ్ రోజున సెలవు

ప్రజాశక్తి-విజయనగరం కోట

పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలకు పోలింగ్ జరిగే మే 13న సోమవారం నాడు జిల్లాలో స్థానిక సెలవుదినంగా ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడించారు. ఆరోజు ప్రైవేటు సంస్థల్లో పనిచేసే కార్మికులు తమ ఓటుహక్కు వినియోగించుకొనేందుకు వీలుగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881 ప్రకారం ఆరోజు సెలవు దినంగా ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సెలవుదినంగా ప్రకటించేందుకు జిల్లా కలెక్టర్‌లకు అధికారాలు దఖలు పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

టిడిపిలో మాజీ కౌన్సిలర్ చేరిక

ప్రజాశక్తి-విజయనగరం కోట

నగరంలోని 42వ డివిజన్ మాజీ కౌన్సిలర్ మంచాల శివాని, నాయకులు వెంకట కార్తీక్, కోరాడ తౌడమ్మ, ఆర్.రత్నకుమారి తదితరులు సోమవారం టిడిపిలో చేరారు. పార్టీ అభ్యర్థి పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఐవిపి రాజు కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్ విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు కార్యదర్శి గంటా పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లింపుపై రిబేట్ నేటితో ఆఖరు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్నులను 5 శాతం రిబేటు సౌకర్యంతో ఏకమొత్తంలో చెల్లించే అవకాశాన్ని నేటి వరకు మాత్రం ఉన్నందున ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఇందు కోసం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసామన్నారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు ఈరోజు రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటాయని తెలిపారు. కావున ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను దారులు గమనించి త్వరితగతిన పన్నులు చెల్లించి రిబేటు సౌకర్యాన్ని పొందాలని సూచించారు.

వడగాల్పులకు గురికాకుండా రక్షణ చర్యలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

ప్రస్తుత వేసవిలో తమ పరిశ్రమలు, వ్యాపారాలు, నిర్మాణ, వాణిజ్య సంస్థల్లో పనిచేసే కార్మికులు వడగాల్పులకు గురికాకుండా ఆయా సంస్థల యజమానులు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కార్మికశాఖ ఉప కమిషనర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ముఖ్యంగా ఆరు బయట పనిచేసే కార్మికుల రక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎంత తీవ్రత ఎక్కువగా వున్న రోజుల్లో మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య బయట వేడి వాతావరణంలో పనిచేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశంలో సరిపడేలా తాగునీరు అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పనిప్రదేశంలో తాగునీరు, ఒఆర్ఎస్, ఐవి ఫ్లూయిడ్స్ మొదలైన తక్షణ ఉపశమన, ప్రథమ చికిత్స మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పనివారు వడగాల్పులకు గురికాకుండా తగు షెల్టర్‌లు ఏర్పాటు చేసుకోవాలి. వడదెబ్బకు గురికాకుండా ఎలా పనిచేసుకోవాలి, వడదెబ్బ తగిలినపుడు ఎటువంటి తక్షణ ప్రథమ చికిత్స చేసుకోవాలో పనివారికి తగిన అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాలు జారీచేసినట్లు పేర్కొన్నారు.

ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎపిటిఫ్ (1938)జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎం.బలరాం నాయుడు, ఎన్‌వి పైడిరాజు ఎన్నికయ్యారు. సోమవారం యూత్ హాస్టల్లో జరిగిన ఎపిటిఫ్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు డి.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు మరో 15 మందిని జిల్లా కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. అంతకుముందు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు ఎ.సదాశివరావు ఆసంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం సంఘం.చేపట్టిన కార్యక్రమాలను చర్చించి కర్తవ్యాలను రూపొందించారు.

ఓటర్లలో విశ్వాసాన్ని కల్గించాలి

- సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర
- జిల్లా పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్
- పోలింగ్ సిబ్బందితోపాటే మైక్రో అబ్జర్వర్లు వెళ్లాలి
- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు హనీష్‌చాబ్రా

ప్రజాశక్తి-విజయనగరంకోట

పారదర్శకంగా ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా కోరారు. ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులది కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పట్ల ఓటర్లలో, ప్రజల్లో నమ్మకాన్ని కల్పించాల్సిన బాధ్యత వీరిపై ఉందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల విధులు, నిబంధనలను వివరించారు. జిల్లాలోని సున్నిత, అతి సున్నిత పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను నియమిస్తామని చెప్పారు. మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల రోజు తాము పరిశీలించిన విషయాన్ని రిపోర్టు రూపంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. వీరిచ్చే రిపోర్టు ఎంతో కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక్కోసారి వీరిచ్చే రిపోర్టు ఆధారంగా అబ్జర్వర్లు రీపోలింగ్‌కు కూడా ఆదేశాలను జారీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఎన్నిక మరునాడు జిల్లా పరిశీలకులు నిర్వహించే స్క్రూటినీలో, సూక్ష్మ పరిశీలకుల రిపోర్టుల ఆధారంగానే నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. వీరుకూడా పోలింగ్ సిబ్బందితో పాటు ముందురోజు రాత్రే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. ఉదయం 5.30కు జరిగే మాక్ పోల్ నుంచి, ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకూ వీరు అక్కడే తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. అనంతరం సిబ్బందితోపాటు రిసెప్షన్ సెంటర్‌కు చేరుకొని నివేదికను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ, పిఒలు, సెక్టార్ అధికారుల విధులపట్ల కూడా మైక్రో అబ్జర్వర్లకు పవర్‌పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు.

ఎన్నికల పరిశీలకులు చాబ్రా, తలాత్ పర్వేజ్ మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకుల విధులు, ప్రాధాన్యతను వివరించారు. ఏదైనా సందేహం తలెత్తితే తమను సంప్రదించ వచ్చునని సూచించారు. పోలింగ్ సిబ్బందితోపాటే వీరు కూడా ముందురోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి చివరినుంచి సీరియల్ నెంబర్లు కేటాయించి, అందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలని సూచించారు. పోలింగ్ ముగిసాక తమ రిపోర్టును సీల్డు కవరులో సమర్పించాలని చెప్పారు. మాక్ పోల్ తప్పనిసరి అని, దీనివల్ల ఓటర్లలో, ఏజెంట్లలో ఓటింగ్ ప్రక్రియ పట్ల నమ్మకం, విశ్వాసం ఏర్పడతాయని అన్నారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటు వేసే దృశ్యాన్ని వీడియో రికార్డింగ్, వెబ్ కాస్టింగ్ చేయకూడదని, ఓటర్లు తాము ఎవరికి ఓటు వేశారో, ఆ రహస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని అన్నారు. పోలింగ్ స్టేషన్లో కనీస సౌకర్యాలు లేకపోతే, సెక్టార్ అధికారుల దష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లో ఏమైనా సమస్యలు తలెత్తినా, పోలింగ్ ఆలస్యం అయినా, ఓటర్లు ఓటు వేయడానికి రాకపోయినా వెంటనే ఆ విషయాన్ని తమ దష్టికి తీసుకురావాలని అబ్జర్వర్లు సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఎఆర్ఒ సుమబాల, ట్రైనింగ్స్ నోడల్ ఆఫీసర్ సుధాకరరావు పాల్గొన్నారు

మండుతున్న ఎండలు..అల్లాడుతున్న జనం

ప్రజాశక్తి-బొబ్బిలి

ఎండలు మండిపోతుండటంతో జనం అల్లాడిపోతున్నారు. రోజురోజుకు ఎండల తీవ్రత పెరగడంతో బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ఎండల తీవ్రత పెరగడంతో మధ్యాహ్నం 12 గంటలు దాటితే పట్టణ, గ్రామీణ ప్రాంతాల రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. ఉదయం 8గంటల నుంచే భానుడు విశ్వరూపం చూపడంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు.

బొబ్బిలి @ 43 డిగ్రీలు ఉష్ణోగ్రత

బొబ్బిలిలో సోమవారం అత్యధిక ఉష్ణోగ్రత 43 డిగ్రీలు నమోదైంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వృద్ధులు, చిన్నారులు వేడి తాపాన్ని తట్టుకోలేపోతున్నారు. ఎండలకు భయపడి బయటకు రావడం లేదు. అత్యవసర పనులు ఉంటే ఉదయం 9 గంటల్లోపు చూసుకుని ఇంటికి వెళ్లిపోతున్నారు.

శీతల పానీయాలకు పెరుగుతున్న గిరాకీ

భానుడు భగభగ మండటంతో ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. పట్టణంలో నిరుద్యోగులు రోడ్ల పక్కన లస్సీ, ఫ్రూట్ జ్యూస్, షర్బత్, కర్బుజా పండ్ల షాపులను పెట్టుకుని జీవనోపాధి పొందుతున్నారు. శీతల పానీయాల షాపులు ఎక్కడికక్కడే దర్శనమిస్తున్నాయి.



ఎండల తీవ్రతతో నిర్మానుష్యంగా ఉన్న బజారు వీధి

సిటియులో వికసిత్ భారత్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో వికసిత్ భారత్ యువమంతన్ కార్యక్రమంలో భాగంగా 'పర్యావరణం కోసం జీవనశైలి' అనే అంశాన్ని ఆధారంగా చేసుకొని 'నమూనా ఐక్యరాజ్యసమితి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ కులపతి ప్రొఫెసర్ రాఘవేంద్ర పి.తివారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇతర దేశాలలో జరిగే సమకాలీన ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయాదేశాలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలు వాటికిగల కారణాలు, అభివృద్ధికి విఘాతం కలిగించే వివిధ కారణాలను అవగాహన చేసుకోవడానికే ఈ మోడల్ యునైటెడ్ నేషన్ కార్యక్రమం అని విద్యార్థులకు వివరించారు. అనంతరం సిటియు వైస్-ఛాన్సలర్ వి.కటిమని మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే ప్రతీ అంశాన్ని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నిర్వహించిన 'నమూనా యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం, నమూనా ఆలిండియా పొలిటికల్ పార్టీల మీటింగ్' లలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమకు కేటాయించిన దేశాలు పార్టీల తరఫున వివిధ అంశాలను రసవత్తరంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో టూరిజం ట్రావెల్ మేనేజ్‌మెంట్‌కు చెందిన డాక్టర్ కుసుమ్ కోఆర్డినేటర్ గా వ్యవహరించగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసన్, డీన్ ప్రొఫెసర్ శరత్చంద్రబాబు, డాక్టర్ ప్రేమ చట్టర్జీ, డాక్టర్ ఎన్‌విఎస్ సూర్యనారాయణ, డాక్టర్ ప్రసాద్ మన్నాల, ఇతర అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లతో సిటియు అధ్యాపకులు

బధిరుల పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

నగరంలోని పూల్‌బాగ్ ప్రాంతంలో వున్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకు 2024-25 సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె.దయానంద తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశంకోరే బాలబాలికలు వినికిడి లోపం ఉన్నట్టు సదరం సర్టిఫికేటు, జనన, కుల ధ్రువపత్రం, పాఠశాల బదిలీ సర్టిఫికేట్‌లతో పాటు రైస్ కార్డు లేదా రేషన్‌కార్డు, ఆధార్, బ్యాంకు అకౌంట్ పాస్‌పుస్తకం మొదటి పేజీ జిరాక్సు ప్రతితో పాఠశాలలో సంప్రదించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మూగ చెవిటి బాల, బాలికలు ఈ పాఠశాలలో చేరేందుకు అర్హులని పేర్కొన్నారు. పాఠశాలలో 1వ తరగతిలో చేరేందుకు 6 నుండి 8 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలన్నారు. టి.సి.ఆధారంగా అన్ని తరగతుల్లో ప్రవేశం వుంటుందన్నారు. పాఠశాలలో చేరే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, హాస్టల్ సౌకర్యంలో భాగంగా భోజన వసతి సౌకర్యాలు, కాస్మెటిక్స్, వినికిడి యంత్రం, 4 జతల బట్టలు(యూనిఫాం), దుప్పట్లు, ట్రంకుపెట్టె, ప్లేటు-గ్లాసు, బూట్లు, సాక్సులు, టై, బెల్టు, మొదలైనవి ప్రభుత్వం ద్వారానే అందజేస్తామని తెలిపారు. ప్రవేశానికి ఎలాంటి ప్రవేశ రుసుంలేదని, డొనేషన్లు లేవని పేర్కొన్నారు. ఆసక్తికలవారు 9000013640, 9440437629 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.